


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

ఆదివారం 6 జూలై 2025 6 పేజీలు




# అట్రాసిటీ కేసులు సత్వరమే పరిష్కరించాలి

## - రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

### - ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వాటా మేరకు వెచ్చించాలి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**
ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లోని సమావేశ మందిరంలో శనివారం ఆయన కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్యల ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యూ అధికారులు, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి, సంక్షేమ శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులతో అట్రాసిటీ కేసులలో పురోగతి, ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, వివిధ శాఖల ద్వారా షెడ్యూల్డు కులాలు, తెగల వారి కోసం వెచ్చిస్తున్న నిధుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలపై బాధితుల నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పెట్టకుండా చూడాలన్నారు. నిధులు దుర్వినియోగం అయితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. జనాభా ప్రాతిపదికన నిధులు ఖర్చు చేయాలని అధికారులకు హితవు పలికారు. దీర్ఘకాలికంగా పేరుకుపోయిన ఎస్సీ, ఎస్టీ భూముల సమస్యలను పరిష్కరించాలని ఆయన తెలిపారు.ఎస్సీ ఎస్టీల సమస్యల పట్ల మానవతా దృక్పథంతో పని చేయాలన్నారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి జూలై మాసం నుండి కార్యాచరణ రూపొందించుకొని, ప్రతి నెల చివరి శనివారం పౌర హక్కుల దినాన్ని నిర్వహించి (మిగతా 2లో)




# మినార్‌పల్లిలో దారుణం

## - భర్తను హత్యచేసిన భార్య



**సూర్య బోధన్ రూరల్**
బోధన్ మండలం మినార్ పల్లి గ్రామంలో దారుణం చోటు చేసుకుంది. శుక్రవారం రాత్రి భార్యాభర్తలు దేశ్య నాయక్, సాలు బాయి ల మధ్య గొడవ జరిగింది. ఈ గొడవలో భార్య సాలు బాయి భర్త దేశ్య నాయక్ ను గొంతు కోసింది. వారి ఇంట్లో నుండి అరుపులు వినబడడంతో స్థానికులు అక్కడికి చేరుకొని గాయపడిన దేశ్య నాయక్ ను బోధన్ ఆసుపత్రికి తరలించారు. ఘటనలో బాధితుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటనలో మృతిని భార్య సాలు బాయి తో పాటు, అతని కుమారుడిని కూడా అనుమానిస్తున్నట్టు రూరల్ ఎస్సై మచ్చందర్ రెడ్డి తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని బోధన్ రూరల్ పోలీసులు చేపట్టారు.

### నిర్దేశిత లక్ష్యాల సాధనకు

# ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి

## - కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

### - ఇందిరమ్మ ఇళ్లు, వన మహోత్సవం పురోగతిపై సమీక్ష

### - సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యలపై దిశా నిర్దేశం



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజోపయోగ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తూ, నిర్దేశిత లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ శనివారం వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు, వన మహోత్సవం, సీజనల్ వ్యాధులు, నివేశన స్థలాల క్రమబద్ధీకరణ అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, డీఎల్పీఓలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, వైద్యాధికారులు, హౌసింగ్ ఏ.ఈలు, ఐకేపీ ఏ.పీ.ఎంలు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష జరిపారు. ఒక్కో మండలం వారీగా ఆయా అంశాలలో ప్రగతిని సమీక్షిస్తూ, అధికారులకు, క్షేత్రస్థాయి సిబ్బందికి కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలలో వేగం పెంచాలని, లబ్దిదారులకు ఐకేపీ, మెప్మా ద్వారా ఆర్థిక తోడ్పాటు కోసం అవసరమైన రుణాలు మంజూరు చేయిస్తూ ఇల్లు నిర్మించుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. గత రెండు వారాలతో పోలిస్తే ఇళ్ళ నిర్మాణాలలో ప్రగతి కనిపిస్తున్నప్పటికీ, మరింత పురోగతి సాధించేలా అకింత భావంతో కృషి చేయాల్సిన (మిగతా 2లో)

# స్పెషల్ డ్రైవ్ ద్వారా 130 పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల రికవరీ

### - బాధితులు జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చి పోగొట్టుకున్న మొబైల్ పొందవచ్చు.

### - మొబైల్ రికవరీలలో రాష్ట్రంలోని జిల్లాలలో కమిషనరేట్లను మినహాయిస్తే,కామారెడ్డి జిల్లా ప్రథమ స్థానం

## - జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపిఎస్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**
కామారెడ్డి జిల్లాలో సెల్ఫోన్లు పోయిన చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సిఈఐఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోగొట్టుకున్న, చోరికి గురైన 130 మొబైల్ ఫోన్లను ( సుమారు 17 లక్షల విలువగల) స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించడం జరుగుతుంది. ఈ మొబైల్ రికవరీలలో రాష్ట్రంలోని జిల్లాలలో కమిషనరేట్లను మినహాయిస్తే, కామారెడ్డి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని అని అన్నారు.




ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఇది వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. మొబైల్ పోయిన లేదా చోరీకి గురైన వెంటనే సంబంధిత పోలీసు స్టేషన్ కు వెళ్ళి దరఖాస్తు ఇవ్వాలి మరియు SIM కార్డ్ బ్లాక్ చేసి అదే నంబరు గల కొత్త SIM తీసుకోవాలి. తద్వారా పోయిన మొబైల్ ఫోన్ల IMEI వివరాలు CEIR వెబ్సైట్ లో బ్లాక్ చేయడం వలన పోగొట్టుకున్న మొబైల్ సులబంగా దొరికే అవకాశం ఉన్నది. జిల్లా పోలీసు కార్యాలయములో పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఇన్స్పెక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో RSI బాలరాజు, 10 మంది కానిస్టేబుల్స్ తో ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరగిందని అన్నారు. గత (15) రోజులలో ఈ టీం అధికారులు 130 ఫోన్ లను రికవరీ చేయడం జరిగింది అన్నారు.ఈ సందర్భంగా 130 మొబైల్ ఫోన్ల రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన టీం సభ్యులు అందరినీ జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.ఇప్పటి వరకు రికవరీ చేసిన ఫోన్ల వివరాలను బాధితులకు తెలిజేయడం జరుగుతుంది. వారు జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చి RSI బాలరాజ్‌ని సంప్రదించి (8712686114) ఫోన్ కు సంభంధించిన వివరాలు చూపించి తీసుకొనగలరు.

# అట్రాసిటీ కేసులు సత్వరమే పరిష్కరించాలి

**(మొదటి పేజీ తరువాయి)**

తహసిల్దార్, పోలీస్ అధికారి తప్పనిసరిగాహాజరు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. జిలాలోని సమస్యలను తెలుసుకునేందుకు వీలుగా మూడు మాసాలకు ఒకసారి డివిఎంసి సమావేశాలు నిర్వహించి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. మూఢ నమ్మకాలు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబంధించిన చట్టాలపై, అవి అందరికీ సమానమనే విషయాన్ని అవగాహన కలిగేలా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు సరైన న్యాయం జరిగేలా అంకిత భావంతో పని చేయాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు పక్కాగా జరిగేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు, స్వయం ఉపాధి కార్యక్రమాలలో కూడా వాటాలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీలకు లబ్ది చేకూరేలా చూడాలన్నారు. కార్పొరేషన్ల ద్వారా వచ్చే పథకాలు అర్హులైన పేదలకు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. పదోన్నతుల్లో ఎస్సీ, ఎస్టీలకు సరైన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని చైర్మన్ సూచించారు. ఎస్సీ, ఎస్టీలను వేధింపులకు గురి చేసే వారి పట్ల కమిషన్ కఠిన చర్యలు చేపడుతుందని అన్నారు. కాగా, అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు నోట్ బుక్కులు, టెక్స్ట్ బుక్కులు, ఏకరూప దుస్తులు అందేలా చూడాలన్నారు.అంతకుముందు ఐడీఓసీకి చేరుకున్న కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. కమిషన్ చైర్మన్, జిల్లా అధికారులు భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సమీక్షలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు నీలాదేవి, జిల్లా శంకర్, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారిణి రజిత, వివిధ శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి

**(మొదటి పేజీ తరువాయి)**

అవసరం ఉందన్నారు. ఇళ్ళ మంజూరీ పొందిన లబ్దిదారులు అందరూ ఇంటి నిర్మాణం చేపట్టేలా పర్యవేక్షణ జరపాలని, క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు.కాగా, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలేందుకు ఎక్కువగా ఆస్కారం ఉన్నందున, తప్పనిసరిగా ప్రతి గ్రామ పంచాయతీలో, ప్రతి నివాస ప్రాంతంలో ముందస్తుగానే నియంత్రణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. క్రమం తప్పకుండా ఫాగింగ్ జరిపించాలని, అందుబాటులో ఉన్న అన్ని ఫాగింగ్ యంత్రాలు వినియోగించేలా చూడాలన్నారు. అవసరమైన వాటికి తక్షణమే మరమ్మతులు జరిపించాలని, పిచికారీ మందులు పంచాయతీలలో సరిపడా నిల్వలు ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. మంచి నీటి వనరులలో గంబుషియా చేప పిల్లలను వదలాలని, మత్స్యశాఖ ద్వారా చేప పిల్లలను సమకూర్చుకోవాలని అన్నారు. ఎక్కడైనా మలేరియ, డెంగీ, విష జ్వరాలు వంటి పాజిటివ్ కేసులు నమోదైతే, సత్వరమే స్పందించి పరిసర ఇళ్ళలో ఫాగింగ్, పిచికారి చేయించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు సోకకుండా పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతీచోట ఫ్రైడే – డ్రైడే కార్యక్రమం అమలయ్యేలా చూడాలన్నారు. పారిశుధ్య కార్యక్రమాలు పక్కాగా జరిగేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. వన మహోత్సవం కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేసుకుని, అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉండాలన్నారు. ఈ ఏడాది 51.11 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యం కాగా, పూర్తి స్థాయిలో మొక్కలు నాటి లక్ష్య సాధనకు కృషి చేయాలని కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. గత సంవత్సరం నాటిన మొక్కలను విధిగా పరిశీలిస్తూ, వివిధ కారణాల వల్ల చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటాలని సూచించారు. మొక్కల సంరక్షణ చర్యలను పక్కగా చేపడుతూ, గ్రామ పంచాయతీలకు ఆదాయం సమకూరేలా, ఉపాధి హామీ కూలీలకు ఎక్కువ పని దినాలు, తద్వారా ఎక్కువ వేతనం లభించేలా చొరవ చూపాలని కలెక్టర్ అధికారులకు హితవు పలికారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, వన మహోత్సవం విజయవంతానికి అంకిత భావంతో కృషి చేయాలన్నారు. ప్రజాప్రతినిధులను, విద్యార్థులను, అన్ని వర్గాల వారిని భాగస్వాములు చేస్తూ, పండుగ వాతావరణంలో మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. కాగా, ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం నిర్ణీత రుసుము చెల్లించిన వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరిస్తూ, నిబంధనలకు అనుగుణంగా ఉన్న వాటికి ప్రొసీడింగ్ లు అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ అంకిత్, డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ ప్రాథమిక సహకార వారోత్సవాలు

**సూర్య రెంజల్**



జాతీయ ప్రాథమిక సహకార సొసైటీ వారోత్స వాల సందర్భంగా జెండా ఆవిష్కరణను సొసైటీ చైర్మన్ భూమారెడ్డి ఎగరవేశారు. శనివారం రెంజల్ మండలంలోని దూపల్లి, రెంజల్ సొసైటీ కార్యాలయాల వద్ద జెండా ఆవిష్కరణ చేపట్టారు. ప్రతి సంవత్సరం జూలై 5వ తేదీ నుండి వారం రోజులపాటు జాతీయ సహకార వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, సొసైటీల అభివృద్ధికి ఎంతో తోడ్పాటును అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు ప్రతాపరెడ్డి, రాజు, గంగాధర్, కార్యదర్శి జీవన్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పలు పాఠశాలలలో గడ్డి మందు పిచికారి

**సూర్య పిట్లం**



పిట్లం మండల కేంద్రంలోని కేజీబీజీవీ మహాత్మ జ్యోతిబాపూలే జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్‌లలో శనివారం గడ్డి మందు పిచికారి చేయించినట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి బలరాం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్షాకాలం ప్రారంభమైనందున పాఠశాల ప్రాంగణంలో విపరీతమైన గడ్డి పిచ్చి మొలకలు మొలకెత్తడంతో అందులో విష సర్పాలు పాములు, తేళ్లు దాక్కుని ఉండే అవకాశాలు ఉన్నాయని, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ప్రాంగణంలో తిరుగుతుంటారని ఆడుతుంటారని వారికి గడ్డి ఉండడం వల్ల ప్రమాదం పొంచి ఉందని గ్రహించి అన్ని పాఠశాలలో గడ్డి మందు పిచికారి చేస్తున్నట్టు ఆయన తెలిపారు. పాఠశాలలలో పెరిగిన గడ్డి పిచ్చి మొక్కలను తొలగించడానికి గడ్డి మందు పిచికారు చేయడంతో పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## ట్రిపుల్ ఐటి- బాసర కు ఎంపికైన ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాల విద్యార్థులు

**సూర్య బాల్కొండ**




ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాల బాల్కొండకు చెందినవిద్యార్థులు మహా ప్రభంజనం సృష్టించారు. పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కలిగిన విద్యార్థులు, 51 మందికి 500 మార్కుల పైన సాధించి అందరి ప్రశంసలు అందుకున్న బాల్కొండ ఆదర్శ పాఠశాల విద్యార్థులు, అదే స్ఫూర్తితో రాష్ట్రంలోని అత్యుత్తమ టెక్నాలజికల్ యూనివర్సిటీ అయిన ట్రిపుల్ ఐటీ బాసర్ క్యాంపస్ కు 7 మంది ఎంపిక అయి రికార్డ్ సృష్టించిన ఆదర్శ పాంశాల జూనియర్ కళాశాల బాల్కొండకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు నిన్న ప్రకటించిన ట్రిపుల్ ఐటీ సీట్లలో రికార్డు నెలకొల్పారు సీట్లు సాధించిన విద్యార్థులైనా గంగోత్రి 571వేంపల్లి నవతా,564 మార్కులు జెట్టి స్రవంతి 5 అశ్విని 561 అంజనీ, 563 అక్షిత, లక్ష్మి నరసింహ, మార్కులు సాధించి త్రిబుల్ ఐటీ ఎంపికయ్యారు ఇంటర్ మొదటి సంవత్సరం లో జాయిన్ అయిన 06 మంది విద్యార్థులు కూడా త్రిబుల్ ఐటీ బాసరకు ఎంపికయ్యారు మొత్తం 13 మంది విద్యార్థులు ఎంపికయ్యారు అని ప్రిన్సిపాల్ గారు శ్రీనివాస్ ప్రసాద్, ఉపాధ్యాయ బృందం అభినందించారు శనివారం ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాల బాల్కొండ లో ఘనంగా సన్మానించారు.కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల కృషిని అభినందిచారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలన్నారు. వాటిని సాధించడం కోసం నిరంతరం శ్రమించ చాలన్నారు. ఇప్పటి నుంచి అనుకున్న లక్ష్యం కోసం ముందుకు సాగితే అది సాధించడం కష్టం ఏమీ కాదన్నారు. విద్యార్థులు ఎంతటి కష్టం ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొంటూ లక్ష్యం వైపు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందించిన అర్బన్ ఎమ్మెల్యే

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



మాలపల్లి ముజాయిత్ నగర్ కు చెందిన అభిబా కౌసర్ గత కొంత కాలంగా క్యాన్సర్ తో బాధపడుతు మెరుగైన చికిత్స కోసం స్థానిక లిఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ నిలి సంప్రదించగా వారు సీఎం సహాయ నీదికి సిఫార్సు చేయడం జరిగిందని తెలియజేసారు.సీఎం సహాయ నిధి పథకం ధ్వరా మంజూరైన 4 లక్షల విలువ గల చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా ఈ రోజు బాధిత కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రజల ఆరోగ్యం, సంక్షేమమే తన మొదటి కర్తవ్యం అని ఏ ఒక్కరినీ ఆరోగ్య సమస్యలతో బాధపడనివ్వకుండా, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి పౌరునికి చేరవేయడమే తన లక్ష్యం అని తెలియజేసారు.పేద, మధ్యతరగతి ప్రజలు మెరుగైన చికిత్సలకు ఆర్థిక భారం కాకుండా సీఎం సహాయ నిధి పథకాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న అత్యవసర పరిస్థితుల్లో తమని సంప్రదించవచ్చని ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు.

## పసికందు అమ్మకం కేసులో నలుగురు అరెస్ట్

**సూర్య - మోపాల్**

ఓ తల్లి తన పసికందును అమ్మకానికి పెట్టిన కేసులో నలుగురిని అరెస్ట్ చేసి రిమాండుకుతరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని చంద్ర శేఖర్ కాలనీకి చెందిన ఓ మహిళ ఓ వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఆయన వల్ల గర్భం దాల్చింది. గత నెల 30న ఓ బాబుకు జన్మ నిచ్చింది. బాబును పెంచలేమని నిర్ధారించుకున్న సమయంలో నగరంలోని హైమద్ పురా కాలానీకి చెందిన నదీమ్, ముసైదాపురా కాలానీకి చెందిన తలా వీరిని సంప్రదించి బాబును విక్రాయించాలని అడిగారు. వారు ఒప్పుకోవడంతో పులంగ్ కు చెందిన దంపతులతో మాట్లాడి రూ. 2లక్షలకు ఒప్పందం కుదిర్చారు. మధ్య వర్తులు మొదట రూ. లక్ష బాబు తల్లికి అందించారు. మిగిలిన రూ. లక్ష ఇవ్వడంలో ఆలస్యం చేయడంతో గొడవ జరిగింది. డబ్బులు ఇవ్వాలని లేదా బాబును తిరిగి ఇచ్చేయాలని సదరు మహిళ మధ్యావర్తులతో గొడవకు దిగగా... విషయం పోలీసులకు తెలిసి విచారణ చేపట్టి అరుగురిపై కేసు నమోదు చేశారు. ఇందులో నలుగురిని శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండుకు తరలించమని ఒకటో టౌన్ ఎస్‌ఎచ్ వో రఘుపతి తెలిపారు. మిగితా ఇద్దరి కోసం గలీస్తున్నామని పెర్కన్నారు.

## గ్రంథాలయ చైర్మన్‌ను కలిసిన తెరవే ప్రతినిధులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డిని కలిసి తెరవే ప్రతినిధులు శాలువాతో సన్మానించి తమ రచనల పుస్తకాలను అందించారు.ఈ సందర్భంగా తెరవే జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్ జిల్లా సాహిత్యానికి సంబంధించి పుస్తకాలను భద్రపరిచేందుకు ప్రత్యేకంగా గ్రంథాలయంలో చోటును కల్పించాలని కవుల రచనలను వివిధ గ్రంథాలయాలకు పంపించే ఏర్పాటు చేయాలని కోరగా తప్పకుండా ఏర్పాటు చేస్తాననిజిల్లా సాహిత్య అభివృద్ధికి కవుల రచనలకు ఎల్లవేళల సహకరిస్తానని చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి అన్నారు.కార్యక్రమంలో తెరవే ప్రతినిధులు తమ పుస్తకాలను చైర్మన్ కు అందించారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ రచయితల వేదిక జిల్లా ఉపాధ్యక్షులు మంద పీతాంబర్ నాగభూషణం కాసర్ల రామచంద్రం పాటల రచయిత కౌడి రవీందర్ తిరుపతిరావు సింగర్ సంధ్య బానోత్ సురేష్ లక్కీ భాస్కర్ పాల్గొన్నారు.

## కల్దుర్కీ సొసైటీలో ఘనంగా సహకార దినోత్సవ వేడుకలు.

**సూర్య బోధన్ రూరల్**




బోధన్ మండలం కల్దుర్కి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో శనివారం 103వ అంతర్జాతీయ సహకార దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.సంఘ చైర్మన్ ఎన్డిసిసిబి డైరెక్టర్ జి.శరత్ సహకార సంఘం జెండాను ఆవిష్కరించారు. సహకార సంఘ గీతాన్ని ఆలకించారు.సీట్లను పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతుల సహకారంతోనే సంఘం అభివృద్ధి పథంలో ఉంది అని కొనియాడారు.రైతుల అభ్యున్నతి కొరకు సహకార సంఘం ఎల్లవేళలా పనులను నిర్వర్తిస్తుందని హామీ ఇచ్చారు.రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలను అందిస్తున్నట్లు గుర్తు చేశారు.రైతుల సహకారంతోనే సహకార సంఘం అభివృద్ధిలో ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు ప్రకాష్, మాధవ రావు,రాము,పర్వయ్య గ్రామ పెద్దలు,సంఘ సీఈవో శ్రీనివాస్ చారి,రైతులు, సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నిరంకుశ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జూలై 9 సమ్మెను జయప్రదం చేయండి

**- CITU రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్వి రమ పిలుపు**



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక నిరంకుశ విధానాలకు నిరసనగా జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను నిర్వహిస్తున్నట్లు సిఐటి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్వి రమ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన సిఐటియు అనుబంధ సంఘాల జిల్లా స్థాయి సమావేశంలో వారు మాట్లాడారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు దశాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న కార్మిక వర్గ హక్కులను ఎటువంటి చర్చ లేకుండానే కేంద్రం నిరంకుశంగా రద్దు చేసింది అన్నారు. వేతనాల కోడ్ ను 2019లో పార్లమెంట్ లో ఆమోదించుకున్న కేంద్ర ప్రభుత్వం, పారిశ్రామిక వివాదాల కోడ్, సామాజిక భద్రత కోడ్,విధి నిర్వహణలో భద్రత ఆరోగ్యం పని పరిస్థితుల కోడ్ ను 2020 సెప్టెంబర్ లో కనీస చర్చకు అవకాశం ఇవ్వకుండా ఆమోదించుకుందన్నారు. పార్లమెంట్లో ప్రతిపక్ష పార్టీల ఎంపీలు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా బాయ్ కాట్ చేసినప్పటికీ బిజెపి ప్రభుత్వం ఏకపక్షంగా నిరంకుశంగా లేబర్ కోడ్ లను ఆమోదించుకొని కార్మిక వర్గ హక్కులను కాలరాసిందని విమర్శించారు. 2019లో కరోన వంటి మహమ్మారితో దేశ కార్మిక వర్గం, ప్రజలు ఇబ్బంది పడుతున్న సందర్భంలో దొడ్డిదారిన ఎ టువంటి చర్చ లేకుండా నిరంకుశంగా కార్మిక చట్టాలను సవరించిందని విమర్శించారు.కేంద్రానికి కార్మికుల ఉపాధి భద్రత ఆరోగ్యం విషయంలో కనీస బాధ్యత లేకుండా ఇష్టా రీతిలో నాలుగు లేబర్ కోడ్ లను అమలులోకి తీసుకొచ్చిందని విమర్శించారు. కార్మిక వర్గం అనేక త్యాగాలు పోరాటాల ద్వారా రక్తం చిందించి సాధించుకున్న హక్కులను అప్రజాస్వామికంగా రద్దు చేసిందని విమర్శించారు. లేబర్ కోడ్ ల ద్వారా, పోరాడి సాధించుకున్న హక్కులు నిలబెట్టుకునేందుకు కార్మికులు సమిష్టిగా చేసే ఏ చర్యనైనా నేరం కిందికి మార్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కొన్ని రాష్ట్రాలలో కార్మిక నాయకులు కార్మిక సమస్యలను లేబర్ డిపార్టుమెంటు దృష్టికి తెచ్చినందుకు తప్పుడు కేసులు పెట్టి వారిని వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడిదారులకు కార్మికులను బానిసలుగా మార్చేందుకు మాత్రమే లేబర్ కోడ్ లను బలవంతంగా కార్మికులపై రుద్దుతున్నారని విమర్శించారు. కావున లేబర్ కోడ్ ల రద్దు, కనీస వేతనాల అమలు కొరకు జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కామారెడ్డి జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయు రాష్ట్ర నాయకులు పాలడుగు సుధాకర్ సిఐటియు జిల్లా కన్వీనర్ కందూరు చంద్రశేఖర్ నాయకులు అరుణ్ కుమార్ రాజనర్సు గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు తిరుమనపల్లి బాలనర్సు కార్యదర్శి శ్యామ్ అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కల్పనా బాబాయ్ ఆశ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇందిరా రాజశ్రీ మధ్యాహ్న భోజన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్ సరస్వతి బీడీ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్యం పురుషోత్తం టేకేదార్ సంగం నాయకులు శ్రీనివాస్ శంకర్ మహదేవ్ నాయకులు మున్సిపల్ నాయకులు మహబూబ్ సంతోష్ రాజు వెంకటేష్ మెప్మా ఆర్పి లో నాయకులు సాయిలు, వెంకటలక్ష్మి మిషన్ భగీరథ నాయకులు నర్సింలు శశి కుమార్ హమాలీ సంఘం నాయకులు నర్సింలు లక్ష్మణ్ పోచయ్య అంజయ్య బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు జగదీష్ సాయిబాబా ఆటో యూనియన్ నాయకులు ఫిరోజ్ అంజా గౌడ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డేపల్లి లో బాలుడికి డెంగ్యూ పాజిటివ్ నిర్ధారణ

**- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి డాక్టర్ రోహిత్**



**సూర్య నిజాంసాగర్**

మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో అర్హాన్ అనే 14 సంవత్సరాల బాలుడికి డెంగ్యూ పాజిటివ్ నిర్ధారణ అయింది. బాలుడు జ్వరం, ఒళ్ళు నొప్పులు కీళ్ల నొప్పులతో బాధపడుతూ అస్వస్థకు గురికావడంతో బాలుడి కుటుంబీకులు శుక్రవారం నిజాంసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా బాలుడికి వైద్య పరీక్షలు చేసి మందులను ఇచ్చారు.బాలుడి రక్త నమోనాలను సేకరించిన వైద్య సిబ్బంది రక్త పరీక్షల అనంతరం బాలుడికి డెంగ్యూ పాజిటివ్ నిర్ధారణ అయినట్లు బాలుడి కుటుంబీకులకు రాత్రి ఫోన్లో మెసేజ్ రావడంతో శనివారం ఉదయం నిజాంసాగర్ ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రోహిత్ బాలుడికి వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులను ఇచ్చారు. బాలుడు కోలుకునే వరకు వైద్య చికిత్సను అందిస్తామని డాక్టర్ రోహిత్ అన్నారు అనంతరం డాక్టర్ రోహిత్ సిబ్బందితో కలిసి వడ్డేపల్లి గ్రామంలో డెంగ్యూ పాజిటివ్ నిర్ధారణకు గురైన బాలుడి ఇంటికి వెళ్లి పరిసరాలను, ఆ కాలనీలో చుట్టు పక్కల ఇండ్ల పరిసరాలను, మురికి కాలువలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ ఇండ్ల చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇండ్ల చుట్టూ నీటి గుంతలు లేకుండా చూసుకోవాలని, మురికి నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు. మురికి నీరు నిలవడం వల్ల ఆ నీటిలో దోమలు వృద్ధి చెందుతాయని దోమ కాటు వల్ల ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు. ఇండ్ల చుట్టూ పరిసరాల్లో చెత్త చెదారం నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన ప్రజలకు సూచించారు. మురికి కాలువలను శుభ్రంగా ఉంచాలని, నీటి పైపు లైన్లు లీకేజీలు లేకుండా చూడాలని దోమల మందులు పిచికారి చేయాలని నీరు నిల్వ ఉన్నచోట, మురికి కలువులలో బ్లీచింగ్ పౌడర్ ను చలాలని గ్రామపంచాయతీ సిబ్బందికి ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వైద్య సిబ్బంది ఉన్నారు.

## పెట్టుబడి తక్కువ రాబడి ఎక్కువ



**సూర్య బాల్కొండ**

రైతులు ఆయిల్ పామ్ సాగుతో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొంద వచ్చుని బాల్కొండ డివిజన్ ఉద్యాన అధికారి రుద్ర వినాయక్ తెలిపారు. శనివారం బాల్కొండ మండలం నాగపూర్ గ్రామంలో ఆయిల్ పామ్ మరి యు దాని సాగుపైన ఆసక్తి ఉన్న రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా రుద్ర వినాయక్ మాట్లాడుతూ మరే ఇతర పంట కు లేని విధంగా ఆయిల్ పామ్ దిగుబడులను మార్కెట్తో సంబంధం లేకుండా కంపెనీల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయిస్తుందన్నారు. ఒక ఎకరం వరి సాగు నీటితో మూడెకరాల ఆయిల్ పామ్ సాగు చేయవచ్చని ఆయన తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న డ్రిప్ సౌకర్యం, మొక్కలకు రాయి తీ సౌకర్యాలను వినియోగించుకొని రైతు లు పెద్ద ఎత్తున పంట సాగు చే యాలని ఆయన కోరారు. వచ్చే సంవత్స రం నుండి ఆయిల్ పామ్ స్కీమ్ ఉండదని సబ్సిడీలు ఏం ఉండవని ఈ సంవ త్సరం రైతులు సబ్సిడీ అవకా శం ఉపయోగించుకొని లబ్ధి పొందా లని కోరా రు. ఈ కార్యక్రమం లో ప్రీ యూనిక్ ఆయిల్ పామ్ కంపెనీ ఏరియా మేనేజర్ సాయికిరణ్, తరుణ్ రైతులు కుస్తాపురం రాజేశ్వర్, గంగారం, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంగన్వాడి చిన్నారులకు పలకల పంపిణీ

**సూర్య,బీర్పూర్**



బీర్పూరు మండల కేంద్ర ంలోని అంగన్వాడి చిన్నారు లకు లయన్స్ క్లబ్ ఆధ్వర్య ంలో పలకలను పంపిణీ చేశారు లయన్ వీరయ్య తల్లిదండ్రుల జ్ఞాపకార్థ ముగా 120 మంది చిన్నారులకు పలకలు మరియు చాక్లెట్స్ వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా పంపిణీ చేయడం జరిగిందని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సీతాల రమేష్ తెలిపారు. రమేష్ మాట్లాడు తూ బీర్పూర్ లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుంటుం దని రాబోవు రోజులలో కూడా లయన్స్ సహకారంతో ముందుకు వెళ్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ సంతోష్, డిస్టిక్ చైర్మన్ మేకల విట్టల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యామ రాములు, కందకుర్తి సంతోష్ అంగన్వాడి సూపర్వైజర్ సుమలత, టీచర్లు పాల్గొన్నారు.

## కవితా సంకలనం కోసం కవితలకు ఆహ్వానం

**- కవితలను పంపండి - - - తెరవే**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



తెలంగాణ రచయితల వేదిక ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తయిన సంద ర్భంగా రాష్ట్రరజతోత్సవ మహాసభలు అక్టోబర్ లో జరుగుతున్న సంద ర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కవులతో ప్రత్యేక కవితా సంకలన గ్రంథం తీసుక వస్తున్నట్లు తెరవే జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్ అన్నారు. దీనికోసం ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు సంబంధించిన కవులు రచయితలు తమ కవితలను 9849062038 నెంబర్ కు వాట్సాప్ ద్వారా తనకు కవితలను పంపించాలని నేను చూస్తున్న తెలంగాణ అనే అంశంపై 2014 తరువాత తెలంగాణ సామాజిక రాజకీయ విద్య వైద్య ఆర్థిక రంగాలపై అభిప్రాయం కవిత రూపంలో ఉండాలని కవిత 25 లైన్లకు మించకుండా పది సంవత్సరాల తెలంగాణపై ప్రత్యేక శైలితో రాసిన కవిత చిక్కగా ఉండాలని డిటిపి చేసిన కవిత చివర కవి పేరు సెల్ నెంబర్ జిల్లా రాయాలని ఒకరు ఒక కవిత మాత్రమే పంపాలని కవితలు పంపించడానికి జూలై 5 చివరి తేదీగా నిర్ణయించినట్టు ఆయన తెలిపారు. ఆసక్తి గలవారు ఈ మంచి అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు.

## త్రిబుల్ ఐటీ కి తిర్మాన్ పల్లి విద్యార్థిని ఎంపిక

**సూర్య ఇందల్వాయి**



ఇందల్వాయి మండలంలోని తిర్మాన్ పల్లీ గ్రామానికి చెందిన వడ్ల జోష్న ఆదిలాబాద్ జిల్లాలోని బాసర త్రిబుల్ ఐటీ కి ఎంపిక అయ్యారని గ్రామస్తులు వెల్లడి ంచారు. ఈ మేరకు శనివారం విద్యార్థిని జోష్న తో పాటు కుటుంబీకులను అభినందించారు. ఇందల్వాయి మండలంలోని చిన్న గ్రామం నుండి త్రిబుల్ ఐటీ కి జోష్న ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉందని పలువురు ప్రశంసి ంచారు. కడు నిరుపేద ఆయన వడ్ల వెంకటేష్ కూతురు అయిన జోష్నా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని అత్యుత్తమ మార్కులు పొంది నేడు బాసరలోని త్రిబుల్ ఐటీ కి ఎంపిక కావడం తమ గ్రామానికి ఎంతో గర్వకారణం గా ఉందని ఆ గ్రామస్తులు వెల్లడించారు.

## ఎస్సైని సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**సూర్య నిజాంసాగర్**



జుక్కల్ పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చిన ఎస్ఐ నవీన్ చంద్ర ను పోలీస్ స్టేష న్లో జుక్కల్ మండల ఎమ్మార్పీ ఎస్ అధ్యక్షుడు ఆయిల్ వార్ మారుతి, బాలాజీ లు శనివారం శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఇబత్ వార్ సూర్యకాంత్, నాగనాథ్, దినేష్, ఫైలు నగేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## బాసర IIITకి తలమడ్ల విద్యార్థిని ఎంపిక

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని తలమడ్ల జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన కు మోటాటి లిఖిత బాసర IIITకి ఎంపికైందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శనివా రం దొమ్మటి బిక్షపతి తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ.రాజంపేట మండలం నుండి ఎంపికైనందుకు ప్రధానోపాధ్యాయు లు, ఉపాధ్యాయులు.లిఖిత కు శుభాకాంక్షలు తెలియజే శారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు. సిబ్బంది పాల్గొన్నారు.

## లింగంపేట్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన దీపక్ కుమార్

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ ఎస్సైగా దీపక్ కుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు.ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్సై వెంకట్రావు కామారెడ్డి జిల్లా హెడ్ క్వార్టర్సు కు వెళ్లారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రొబిషనర్ ఎస్సైగా పూర్తి చేసుకున్న దీపక్ కుమార్ ను లింగంపేట్ ఎస్సైగా పోస్టింగ్ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు.మండలంలో శాంతి భద్రతలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు.

# జూలై 7 న జరిగే 31వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరపాలి...!

## - ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంఛార్జి, సామ్యేల్ మాదిగ, రాష్ట్ర నాయకుడు కంతి పద్మారావు..!

**సూర్య ఎల్లారెడ్డి**

ముప్పై సంవత్సరాల ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఎన్నో అవమానాలు అవరోధాలు ఎదుర్కొంటూనే మాదిగ, అన్ని ఎస్సీ కులాలకు, సమాజం లోని ఇతర అన్ని కులాలకు ఎన్నో హక్కులు, అవకాశాలు, సాధించిందని, ప్రధానంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధించుకోవడం జరిగింది. ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంథని సామ్యూల్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కంతి పద్మారావు మాదిగ అన్నారు, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయం లో రాష్ట్ర



నాయకులు కంతి పద్మారావు మాదిగ ఆధ్వర్యంలో జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ను పురస్కరించుకుని ఆవిర్భావ దినోత్సవానికి అన్ని వర్గాల ప్రజలను ఆహ్వానించాలని మాదిగ జాతి ఉద్యమ శ్రేణులకు పిలుపునిస్తున్నాం అని ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం లో తెలిపారు ఈకార్యక్రమంలో కామారెడ్డి జిల్లా పర్యవేక్షకులు మంథని సామ్యేల్ మాదిగ హాజరై ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని గ్రామాల్లో మండలాలలో ఘనంగా జరుపడానికై దిశా నిర్దేశం చేయడం జరిగిందని పేర్కొన్నారు ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కంతి పద్మారావు మాదిగ, మండల అధ్యక్షులు రామగల్ల శివానందం మాదిగ, పట్టణ అధ్యక్షులు రొడ్డ నరేష్ మాదిగ, నాయకులు శివంగు సామ్యేల్ మాదిగ,రొడ్డ ఆగమయ్య, బక్కోల్ల రాజు,మర్ల బాలరాజు, సింధు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా యూరియా కొరత సమస్య ను పరిష్కరించాలి

## -రైతులను వెంటనే ఆదుకోవాలి - బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లావ్యాప్తంగా యూరియా కొరత సమస్యను పరిష్కరించి రైతులను వెంటనే ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ కు శనివారం బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి వినతిపత్రం అందజేశారు. అనంతరం విలేకరి సమాజంలో మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఈ వానాకాలంలో సుమారు 4 లక్షల 15 వేల ఎకరాల్లో వరి పంట సాగు జరిగినట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేసారు, ఈ సాగుకు 75 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటివరకు కేవలం 25 వేల 580 మెట్రిక్ టన్నుల యూరియానే రైతులకు సరఫరా చేయబడినది. ఇంకా సుమారు 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా కొరత ఉండటంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. యూరియా దొరకక రైతులు సొసైటీలు, డీలర్ల చుట్టూ తిరుగుతూ పడిగాపులు కాస్తున్నారు. కొన్ని సొసైటీలకు ఇంకా యూరియా కేటాయింపులు లేకపోవడంతో రైతులు ముందుగానే డబ్బులు కట్టి యూరియా తెప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్న యూరియా దొరకడం లేదు.ప్రైవేట్ డీలర్లు మరియు బడా రైతులు పెద్ద మొత్తంలో యూరియా కొనుగోలు చేయడం వల్ల చిన్నకారు, సన్నకారు రైతులకు యూరియా అందకపోవడం వలన వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యూరియా కొరతను ఆసరాగా చేసుకుని కొందరు వ్యాపారులు యూరియాను బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు అమ్ముతున్నారు. దీనివల్ల రైతులు



అడ్డగోలు ధరలు చెల్లించలేక, కొనుగోలు చేసినా అది సరిపోక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.యూరియా కొరత వల్ల రైతులు వేసిన వరి పంట ఎదుగుదల మందగించడంతో రైతులు మరింత నష్టానికి గురికావాల్సి వచ్చే పరిస్థితి ఏర్పడుతుంది. కావున, జిల్లాలో యూరియా కొరత లేకుండా తక్షణమే రైతులకు అవసరమైన యూరియా సరఫరా చేయాలని కోరుతున్నాను. లేనిచో ఈ సీజన్లో వరి పంట దిగుబడి తీవ్రంగా తగ్గి, రైతుల జీవితాలు సంక్షోభంలోకి వెళ్లే ప్రమాదం ఉందన్నారు.

# చెయ్యి చెయ్యి కలిపారు... పోలీస్ స్టేషన్ ఆవరణను శుభ్రపరిచారు



**సూర్య- బిక్కనూర్**

నిత్యం ప్రజల రక్షణ కోసం కృషి చేసే పోలీసులు తమ పరిసర ప్రాంతాలను శుభ్రం చేయడానికి చెయ్యి చెయ్యి కలిపి పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేశారు. మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం సీఐ సంపత్ కుమార్, ఎస్సై ఆంజనేయులు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను, చెత్త చెదారాన్ని శ్రమాధానం చేసి తొలగించారు. ఈ సందర్భంగా సిఐ సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసర ప్రాంతాలను, అధికారులు తమ కార్యాలయాల పరిసర ప్రాంతాలను శుభ్రం చేసుకోవాలని, దోమలు వృద్ధి చెందకుండా పోలీస్ స్టేషన్ ఆవరణలో నీటి నిల్వలు లేకుండా చేసినట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలలో శుభ్రత పాటించాలనే ఉద్దేశంతో పోలీస్ సిబ్బంది నడుంబిగించి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# కుల సంఘాల ప్రతినిధుల నుంచి ఎమ్మెల్యేకు వినతులు

## -సంఘాల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే హామీ

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రానికి చెందిన వివిధ కుల సంఘాల ప్రతినిధులు శనివారం కామారెడ్డి బీజేపీ శాసనసభ్యులు కాటిపల్లి వెంకట రమణా రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా ముదిరాజ్ సంఘం, పద్మశాలి సంఘం, గౌడ్ సంఘం, కాసం సంఘం, కోమటి సంఘం, రజక పెద్ద సంఘం, కురేలి పెద్ద సంఘం, మేకల సంఘం, రజక సంఘం, విశ్వబ్రాహ్మణ సంఘం, పాశం సంఘం, ముస్లిం సంఘం, శివ మున్నూరు కాపు సంఘం, కాటిపాపల సంఘం, కట్లకుంట్ల సంఘం, మెత్తల వారి సంఘం, మాదిగ సంఘం, నాయిని బ్రాహ్మణ సంఘం, కుమ్మరి సంఘం ప్రతినిధులు తమ సంఘాల కు సంబంధించిన సమస్యలు, సమస్యల పరిష్కారం కోసం అభివృద్ధి అంశాలను వినతిపత్రాల రూపంలో ఎమ్మెల్యేకు సమర్పించారు. సమావేశంలో ప్రతినిధులు మాట్లాడుతూ, తాము ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. వినతులను సమీక్షించిన ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి సంఘానికి అభివృద్ధి సాధనలో సమాన స్థానం ఉంటుందన్న విశ్వాసాన్ని తెలిపారు. ఈ సందర్భంగా కుల సంఘాల సభ్యులు ఎమ్మెల్యే యొక్క సానుకూల స్పందనకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని వివిధ సామాజిక వర్గాల మధ్య సమన్వయం, సహకారం మరింత బలపడేందుకు ఈ సమావేశం ఉపకరిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# నూతన ఎస్సై ని సన్మానించిన ఏఎంసి డైరెక్టర్

**సూర్య, నాగిరెడ్డిపేట్**

నాగిరెడ్డిపేట్ ఎస్సైగా భార్గవ్ గౌడ్ నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శనివారం ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగేశ్వర్, ఎస్సై భార్గవ్ గౌడ్ ను మర్యాద



పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శాంతి భద్రత పరిరక్షణకు కృషి చేయాలి అన్నారు.

# త్రిబుల్ ఐటికి లింగంపేట్ విద్యార్థులు ఎంపిక

**సూర్య,లింగంపేట్**







లింగంపేట్ మండల కేంద్రానికి చెందిన పలు పాఠశాల విద్యార్థులు ఐదుగురు త్రిబుల్ ఐటీ లకు ఎంపికయ్యారు.శుక్రవారం విడుదల చేసిన త్రిబుల్ ఐటీ జాబితాలో లింగంపేట్ విద్యార్థుల పేర్లు రావడంతో పాఠశాలాల ప్రిన్సిపాల్ల తో పాటు ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.లింగంపేట్ మండలంలోని బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు బాలికలు బాసర రాజీవ్ గాంధీ యూనివర్సిటీ అఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ త్రిబుల్ ఐటికి కోమట్పల్లి గ్రామానికి చెందిన వి.తేజస్విని, ఐలాపూర్ గ్రామానికి చెందిన పి.శ్రీవాణి,ఎం సంజన, ఎంపికైనట్లు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శోభారాణి తెలిపారు.అలాగే లింగంపేట్ మైనార్టీ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు తోట నిక్షయ్,పాల్తీయ రాహుల్ త్రిబుల్ ఐటీ బాసరకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ వెంకట్రాములు తెలిపారు. విద్యార్థులు కష్టపడితే మంచి భవిష్యత్తు ఉంటుందని వారు పేర్కొన్నారు.చదువుతోటే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని అన్నారు.

# బాసర త్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన విద్యార్థి

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని శ్రీ చైతన్య విద్యానికేతన్ కు చెందిన విద్యార్థి భూర్ల ఋషికేష్ బాసర త్రిబుల్ ఐటీ లో ప్రవేశానికి అర్హత సాధించాడని, పాఠశాల కరెస్పాండంట్ రేణు కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ అశోక్ యాదవ్ తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ రిషికేష్ ఇటీవల పదవ తరగతి పరీక్షల్లో మండలంలో మూడవ ర్యాంకు సాధించి, పాలీసెట్ లో 462 ర్యాంకు సాధించాడని, గతంలో కూడా సైనిక్, నవోదయ లలో కూడా అర్హత సాధించాడని వారు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థి రిషికేష్ మాట్లాడుతూ తనకు చిన్నప్పటినుండి అంతరిక్ష ప్రయోగాలు చేయడం చాలా ఇష్టమని, తాను శాస్త్రవేత్తగా ఎదిగి దేశానికి సేవ చేయాలని ఉందని, తన ఎదుగుదలకు సహకరించిన తల్లిదండ్రులకు, గురువులకు తోటి మిత్రులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు

# మోటాట్ పల్లిలో ప్రభుత్వ పాఠశాలను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని మోటాట్ పల్లిలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను పునః ప్రారంభం చేశామని గ్రామ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యా వనరుల అధికారి రాజ గంగారెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ 2013 సంవత్సరంలో విద్యార్థులు లేకపోవడంతో అప్పటి అధికారులు పాఠశాలను మూసివేశారని, తిరిగి ఇటీవల నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో 28 మంది విద్యార్థులు గ్రామంలో ఉన్నట్లు గుర్తించి పాఠశాల ప్రారంభించాలని ఉన్నతాధికారులను కోరడంతో స్పందించిన విద్యాధికారులు పాఠశాలను పునః ప్రారంభిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారని, సోమవారం నుండి పాఠశాలలో విద్యార్థులు హాజరుకావాలని, గ్రామానికి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

# ఈత చెట్లను నాటిన ఎక్సైజ్ శాఖ అధికారులు




**సూర్య రెంజల్**

వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈత చెట్లను నాటి నట్లు ఎక్సైజ్ శాఖ ఎస్సై షేక్ జలీల్ తెలిపారు. శనివారం రెంజల్ మండలంలోని బాగేపల్లి గ్రామంలో గల పెద్ద చెరువు కట్టపై వన మహోత్సవంలో భాగంగా సుమారు 2000 ఈత మొక్కలను నాటి నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల, జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మొక్కలను నాటడం జరిగిందని, వాటిని ప్రత్యేకంగా ఉపాధి కూలీల చేత సంరక్షణను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రఫీ హైమద్, ఏపీవో రమణ, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, గౌడ సంఘం సభ్యులు సాయి బాబా గౌడ్, సురేందర్ గౌడ్, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

**సూర్య మాక్లూర్**

సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ అన్నారు. మండల కేంద్రంలో గల నర్సింగ్ కళాశాలలో విద్యార్థులకు శనివారం పలు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ..మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకొని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారని విద్యార్థులు అవగాహన పెంచుకొని ఎటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా జాగ్రత్తం చేయాలన్నారు. విద్యార్థులు షీ టీమ్ వ్యవస్థను




ఉపయోగించుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ సరళ,ఏఎస్ఐ రమేష్, ఫ్యాకల్టీ,విద్యార్థులు పాల్గొన్నారు. సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సూర్య మాక్లూర్ సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ అన్నారు. మండల కేంద్రంలో గల నర్సింగ్ కళాశాలలో విద్యార్థులకు శనివారం పలు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ..మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకొని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడు తున్నారని విద్యార్థులు అవగాహన పెంచుకొని ఎటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా జాగ్రత్తం చేయాలన్నారు. విద్యార్థులు షీ టీమ్ వ్యవస్థను ఉపయోగించుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ సరళ,ఏఎస్ఐ రమేష్,ఫ్యాకల్టీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## పదోన్నతులు పోలీసులకు మరింత బాధ్యతను పెంచుతాయి

**-పదోన్నతులు జీవన శైలిని మార్చే విధంగా ఉత్సాహాన్ని కలిగిస్తాయి - నిజాయితీగా ప్రజలకు సేవలు అందించాలి**

**-జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

పోలీస్ కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్గా పదోన్నతి పొందిన (13) పోలీసులను అభినం దించి పదోన్నతి చిహ్నాన్ని అలంకరించిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ పొందిన వారి వివరాలు 1.ఏ.రామేశ్వర్ రెడ్డి,- లింగంపేట్ PS, 2. మధుకర్- ఎల్లారెడ్డి PS, 3. ఏ. దేవేందర్ - లింగంపేట్ PS 4.బిఎం. రాజు - దేవునిపల్లి PS, 5. సిహెచ్. సాయిలు - బిచ్కుంద, PS 6. జి. రాజు కుమార్ -బిచ్కుంద PS 7. ప్రిన్స్ బాబు - VR 8. పి. అనిల్ కుమార్- రాజంపేట PS 9. రామారావు - మాచారెడ్డి PS, 10. సిహెచ్ స్వామి - మాచారెడ్డి, 11. సిహెచ్ శ్రీనివాస్- నాగిరెడ్డి PS 12. సిహెచ్



మహేందర్- VR 13. సంజీవులు - దేవునిపల్లి లు హెడ్ కానిస్టేబుల్ గా, పదోన్నతి పొందిన పోలీసులు గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. పదోన్నతి పోలీసు లకు ఎస్పీ గారు పదోన్నతి చిహ్నాలను అలంకరించి శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూపోలీస్ శాఖలో పదోన్నతులు బాధ్యతను పెంచడం తోపాటు, సేవా ఉత్సాహాన్ని మరింత గాఢం చేస్తాయని తెలిపారు. ప్రజల సేవలో నిజాయి తీగా విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి తప్పకుండా గుర్తింపు లభిస్తుందని తెలి పారు. సీనియారిటీ ప్రకారం అందరికీ ప్రమోషన్ లభిస్తుందని, అలాగే బదిలీ ప్రక్రియలో విల్లింగ్ స్టేషన్లు, సీనియారిటీ, దంపతుల సేవలు, ఆరోగ్య పరిస్థితులు, సర్వీస్ రికార్డులు తదితర అంశాలు పరిగణనలోకి తీసుకొని బదిలీలు జరుపుతున్నట్లు తెలిపారు. పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబు ల్లు ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేసి, ఉన్నతాధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఎరువుల కొరత సృష్టిస్తే చర్యలు తప్పవు

**- ఏవో నవీన్ కుమార్**

**సూర్య- నవీపేట్**



రైతులకు ఉన్న విస్తీర్ణాన్ని బట్టి పంటల అవసరానికి అనుగుణంగా ఎరువులను పంపిణీ చేయాలని, ఎరువుల కొరత సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్ అన్నారు. మండలంలో గల వివిధ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలో గల అబ్బాపూర్ (ఎం), పోతంగల్, అభంగపట్నం, నవీపేట్ ఎరువుల గోదాములను ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రైతులు కలిగి ఉన్న విస్తీర్ణానికి అనుగుణంగా ఎరువులు పంపిణీ చేయడం జరుగుతుందని. వర్షాకాల పంటకు సంబంధించి ఎలాంటి ఎరువుల కొరత లేదు కాబట్టి రైతులు ఆందోళన చెంద కూడదని అన్నారు. పంట మొత్తానికి సరిపోను ఎరువులు తీసుకొని రైతులు నిల్వ చేయకూడదని కోరారు. ఎరువుల కొరత సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈపిఒఎస్ పరికరం ద్వారానే ఎరువుల క్రయవిక్రయాలు జరపాలని నిర్వాహకులను ఆదేశించారు. మండలంలో ఇప్పటికే 50 శాతం వరి నాట్లు పూర్తి కావడం జరిగిందని. 1774 ఎంటిఎస్ యూరియా, ఇతర కాంప్లెక్స్ ఎరువులు 2036 ఎంటిఎస్ ను రైతులకు ప్రైవేటు మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపినారు. ఆయనతోపాటు సొసైటీ సిబ్బంది రాహుల్, విజయ్, వంశీ, చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

## లింగంపేట్ బంజారా మండల అధ్యక్షుడుగా దేవిదాస్ ఎన్నిక

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ బంజారా మండల అధ్యక్షుడుగా జాదవ్ దేవిదాస్ ఎంపిక య్యారు. శనివారం లింగంపేట్ మండల కేంద్రంలో జిల్లా బంజారా అధ్యక్షుడు రాథోడ్ సురేందర్,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్,ఎన్నికల అధికారి మోతి సింగ్ ఆధ్వర్యంలో మండల బంజర కార్యవర్గాన్ని నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా సర్పనాయక్, ఉపాధ్యక్షులుగా చంద్రు నాయక్,బీమా నాయక్, దేవి సింగ్ నాయక్, కోశాధికారిగా భానోత్ మోతిరాం నాయక్,గౌరవ అధ్యక్షులుగా గోపాల్ నాయక్, కార్యవర్గ సభ్యులుగా బాధావత్ నౌషా నాయక్,బలరాం నాయక్,విజయ్ కుమార్, రామావత్ పాండు,సలహాదారులుగా సురేష్, కిషన్,చంద్ర నాయక్, గోపాల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని బంజర జిల్లా అధ్యక్షుడు సురేందర్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారా జాతీయ సంస్కృతి సాంప్రదాయాన్ని కాపాడుకుంటూ సేవాలాల్ మహారాజ్ రామ్ రావ్ మహారాజ్ చూపిన మార్గంలో ముందుకు సాగాలని పేర్కొన్నారు. రాజకీయాల్లో బంజరులంతా బలపడాలని అన్నారు. గత చరిత్ర మనం తిరిగి చదివితే ఏ ఉద్యమంలో నైనా మన జాతి ముందుండి ఉద్యమం చేసిందని చరిత్ర చెబుతుందని అన్నారు. ఏ ప్రభుత్వాలైన మన జాతికి చిన్నచూపు చూస్తే సహించేది లేదని అన్నారు. బంజారా మండల నూతన కార్యవర్గాన్ని పూలమాలలు శాలవలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లింగంపేట్ బంజారా నాయకులు,పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహాల నిర్మాణం చేసేలా చర్యలు తీసుకోవాలి

**మండల ప్రత్యేక అధికారి**

**సూర్య రెంజల్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక ంగా నిరుపేదలకు అందిస్తున్న ఇందిరమ్మ గృహాల నిర్మాణం చేసుకునేలా చర్యలు చేపట్టాల ని మండల ప్రత్యేక అధికారి, డి ఎల్ పి ఓ నాగరాజు సూచించారు. శనివారం రెంజల్ మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇంచార్జ్ ఎంపీడీవో రఫీ అహ్మద్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇందిరమ్మ గృహాలను లబ్ధిదారులు నిర్మాణం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎవరైనా లబ్ధిదారు లు గృహ నిర్మాణం చేపట్టకపోతే వారి చేత రాతపూర్వకంగా ఫిర్యాదును తీసుకొని, ప్రభుత్వ అందించిన ప్రొసిడింగును కాపీని తీసుకోవాలన్నారు. గ్రామాలలో శానిటేషన్ చేపట్టాలని, త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని, సిజనల్ వ్యాధులు ప్రభావితం కాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపిఈ పిఆర్, పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ గృహాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్య రాకుండా పైప్ లైన్ మరమ్మత్తులు

**సూర్య రెంజల్**



ప్రజలకు త్రాగునీటి సమస్య రాకుండా ఉండేందుకు పైప్ లైన్ల మరమ్మత్తులను చేపట్టినట్లు పంచాయతీ కార్యదర్శి షేక్ సలాం తెలిపారు. మండలంలోని ధూపల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉన్నటువంటి వాటర్ ట్యాంకు వద్ద పైప్లైన్ లీకేజీ ఉండడంతో ప్రజలకు త్రాగునీటి ఇబ్బంది సమస్య రాకుండా ఉండేందుకై మరమ్మత్తుల ను చేపట్టినట్లు ఆయన తెలిపారు. వర్షాకాలంలో త్రాగునీటితో ప్రజలకు అనారోగ్య బారిన పడకుండా ఉండేందుకై గ్రామంలోని పైప్ లైన్ లీకేజీలను అన్నిటిని కూడా మరమ్మత్తులు చేపట్టారు. ప్రజలు అనారోగ్యల బారిన పడ కుండా ఉండేందుకై దోమల మందును, పిచ్చి మొక్కలకు గడ్డి మందును పిచికారి చేపట్టారు. వెంట పంచాయతీ కరోబార్ కిరణ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ట్రిపుల్ ఐటీ కి ఇద్దరు విద్యార్థుల ఎంపిక

**సూర్య రెంజల్**






పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి బాసర ట్రిపుల్ ఐటీ లోకి ఇద్దరు విద్యార్థులు ఎంపిక కావడం హర్షణీయమని మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ముస్కాన్ 550 విద్యార్థిని, యశ్వంత్ 548 విద్యార్థులు మార్కును సాధించడంతో పాటు ఇటీవల నిర్వహించిన ట్రిపుల్ ఐటీ లో ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన ఎంపీడీవో

**సూర్య,లింగంపేట్**




లింగంపేట్ మండల కేంద్రంలోని చేపడుతున్న పారిశుద్ధ్య పనులను ఎంపీడీవో నరేష్ పరిశీలించారు. శనివారం హోటల్లు,ఇండ్ల వద్ద నిల్వ నీళ్లను పారబోయించి పరిసరాలు శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్ల చుట్టు,హొటల్ల పరిసరా ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. నిలువ నీరు ఉంచుకున్నట్లయితే దోమలు చేరి రోగాల బారిన పడతారని వారికి సూచించారు. వీరి తోపాటు మండల లోని మెంగారం,మాలోత్ తండాలో ఎంపిఓ మలహరి పారిశుద్ధ్య పనులు, పరిశీలించారు. మెంగారంలో అంగన్వాడీ కేంద్రాన్ని విజిట్ చేసి ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. వీరి వెంట ఈవో శ్రావణ్ కుమార్, బాలమని పంచాయతీ కార్మికులు,సిబ్బంది ఉన్నారు.

# ఎస్సీ ఎస్టీలకు చట్టాలు సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన కల్పించాలి

**- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

గ్రామాలలో సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని గ్రామం మధ్యలో నిర్వహించి ఎస్సి, ఎస్టీల సమస్యలను పరిష్కరించడంతో పాటు వారి కొరకు రూపొందించిన చట్టాలు, సంక్షేమ పథకాలు గురించి సంపూర్ణ అవగాహనను కల్పించాలని రాష్ట్ర ఎస్సి, ఎస్టి కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఎస్సి, ఎస్టీ ల్యాండ్ ,అట్రాసిటీస్ కేసులపై తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల మరియు తెగల కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కమిషన్ సభ్యులు, అధికారులు, ఎస్సి, ఎస్టి సంఘాల సభ్యులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు మొదటగా జిల్లాలో నమోదైన కేసులకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు అవసరమైన కేసుల వివరాల నివేధికను అందించాలని పోలీస్ అధికారులను కోరారు. జులై నెలాఖరులోగా పెండింగ్ లో ఎస్సి, ఎస్టీ లకు సంబంధించిన కేసులను పరిష్కరించాలని, ప్రతినెల చివరి వారంలో సివిల్ రైట్స్ డెను మరియు ప్రతి మూడు నెలలకు ఒకసారి డివిఎంసి సమావేశాన్ని నిర్వహించి ఎస్సి, ఎస్టి ల సమస్యలను పరిష్కరించడంతో పాటు, విదేశీవిద్య, రాజీవ్ యువశక్తి వంటి పథకాలను గురించి తెలియజేయండంతో పాటు చట్టాలు మరియు సంక్షేమ పథకాలను గురించి వివరిస్తూ ఎస్సి, ఎస్టీలను చైతన్య పరచాలన్నారు. సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను గ్రామంలోని చావడి, గ్రామపంచాయితి లేదా ప్రధాన కేంద్రంలో అన్ని కులాలను బాగస్వాములను చేసి శాఖపరమైన అధికారులు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని, ఈ




కార్యక్రమానికి తప్పకుండా తాసిల్దార్, ఎస్ఐ, జిల్లా అట్రాసిటీ కమిటీ సభ్యులు హాజరుకావాలని సూచించారు. జిల్లాలో కొత్త డిస్టిక్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేసినందుకు మరియు జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి 30 గుంటల స్థలాన్ని కేటాయించినందుకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో బెస్ట్అవలేబుల్ స్కూళ్లకు సంబంధించి నిధుల అమలులో జాప్యం లేకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని, స్కూల్ లలో విద్యార్థులకు స్కూల్ యూనిఫాం, బుక్స్ అందించడంలో ఆలస్యం కాకుండా మరియు పిల్లలకు ఎలాంటి బేషజాలు లేకుండా చూడడంతో పాటు ఇతర సమస్యల పరిష్కారానికి జిల్లాలో ఉన్న 3 బెస్ట్ అవలేబ్ స్కూల్స్ ను జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో విజిట్ చేసి ఆయా స్కూల్లో యాజమాన్యాలతో సమావేశం ఏర్పాటు చేసి పరిష్కారానికి తగు ఆదేశాలను జారీ చేయాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఎస్సీ, ఎస్టీల ప్రాంతాల్లోనే ఉపయోగించాలని, కాంట్రాక్ట్ పనులలో ఎస్సీ ఎస్టీలకు వారి వాటాల ప్రకారం రిజర్వేషన్ అమలు చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో ఎస్సీ, ఎస్టీలకు వారి రిజర్వేషన్ ప్రకారం వాటా కల్పించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీల భూసమస్యలను భూభారతి చట్టం ద్వారా పరిష్కరించాలన్నారు. మానవసేవయే మాధవ సేవ అని.. అధికారులకు సేవ చేసే అవకాశం ప్రభుత్వం కల్పించిందని జిల్లాలో ఉన్న 25% ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి అధికారులు చొరవ చూపాలని అన్నారు. కామారెడ్డి దేవునిపల్లిలో నడిపిస్తున్న లింగంపేట సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల స్కూల్ ను లింగంపేట లోనే నిర్వహించేందుకు అనువైన ప్రైవేట్ బిల్డింగును తాత్కాలికంగా చూడాలని అదేవిధంగా లింగంపేటలో శాశ్వత గురుకుల భవనం నిర్మాణానికి స్థలాన్ని సేకరించాలని ప్రభుత్వం నుండి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని అన్నారు. సదాశివ్ నగర్ మండలం లింగంపల్లి మరియు భికునూరు మండలం పెద్దలింగారెడ్డి గ్రామాల్లో గల దళితుల భూముల సమస్యలను పరిష్కరించి వారి భూముల అభివృద్ధికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా బోర్లను వేయించాలని అన్నారు.ఎల్లారెడ్డి లో ఉన్న సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రాథమిక సమస్యను ఆర్డిఓ ఆధ్వర్యంలో పరిశీలించి వాటితోపాటు ఆ విద్యాలయంలో ఉన్న ఇతర సమస్యలను కూడా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు.కార్యక్రమానికి హాజరైన పలువురు పలు కేసులు, సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ మాట్లాడుతూ ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు చర్యలు చేపడతామని అన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ను విసిట్ చేసి విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపడతామన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులలో బాధితులకు మరింత వేగంగా పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని, ఎస్సీ, ఎస్టీల నిధులు సరిగా వినియోగ మయ్యేలా చూస్తామని, భూభారతి యాక్ట్ ద్వారా ఎస్సీ ఎస్టీ అసైన్డ్ భూముల వివాదాలకు పరిష్కరిస్తామని, ఇందిరమ్మ ఇండ్లలో ఎస్సీ ఎస్టీ వారికి తగిన ప్రాధాన్యం అమలయ్యేలా చూస్తామని, వానాకాలం సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా అన్ని గ్రామాలు మున్సిపాలిటీలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు , నీలాదేవి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్, రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ విక్టర్, ఆర్డీవో జ్యోతి, డీఎస్పీలు, ఆయాశాఖల జిల్లా అధికారులు ఎస్సి, ఎస్టి సంఘాల ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.




## ఎస్సీ, ఎస్టీ కమిషనర్ చైర్మన్ కలిసిన దళిత నాయకులు

**సూర్య -బాన్సువాడరూరల్**



తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను బాన్సువాడకు చెందిన దళిత నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి దళితుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. శాలువా, పుష్పగుచ్చంతో ఘనంగా సత్కరించారు ఈసందర్భంగా దళితనాయకులు సంతోష్ మాట్లాడుతూ స్వాతంత్ర్య%శీ% వచ్చి 78 సంవత్సరాలు గడిచిన దళితులు ఇంకా వివక్షను ఎదుర్కొంటున్నారన్నారు. పలు గ్రామాల్లో ఇతర కులస్తులు దళితుల భూములను అక్రమంగా కబ్జా చేస్తున్నారన్నారు.మరికొన్ని చోట్ల రాజకీయ పలుకుబడి, ధన బలం లేని దళితులపై దాడులు, లైంగిక వేధింపులు, కుల బహిష్కరణ, గ్రామ బహిష్కరణ వంటివి జరుగుతున్నాయని ఆరోపించారు. భూమి విషయంలో పలువురు రెవిన్యూ, పోలీస్ అధికారులముందు తమ గోడును వెళ్ళబోసుకున్న దళితులపై చిన్న చూపు చూడటం,పట్టించుకోక పోవడం చేస్తున్నారన్నారు. అధికారుల నిర్లక్ష్యంతో కోర్ట్ కు వెళ్లే స్తొమత లేక, స్టేషన్లలో న్యాయం జరగక దళితులు మానసిక వేదనతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు దళితులకు సత్వరం న్యాయం జరిగేవిధంగా దృఢ హెచ్చరికలు జారిచేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం జిల్లా అధ్యక్షులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రెవెన్యూ దరఖాస్తులు పరిష్కరించాలి సబ్ కలెక్టర్

**పెద్ద కొడప్ గల్**



రైతుల సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులో తీసుకున్న దరఖా స్తులను నెల రోజు ల్లోపు పరిష్కరించాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పెద్దపుడంగల్ తహసిల్ కార్యాలయాన్ని శనివారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో మొత్తం 499 దరఖాస్తులు వచ్చాయని అందులో 152 మందికి నోటీసులు అందజేశామని మిగతా వాటిలో చాలావరకు అటవీ శాఖకు సంబంధించిన దరఖాస్తుల వచ్చాయని ఆమె తెలిపారు ఇందిరమ్మ ఇళ్ల పనితీరుపై ఆమె అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు త్వరితగతిన ఇల్లు నిర్మించుకోవాలని వాటి బిల్లులను నాలుగు విడతల్లో అందజేస్తామన్నారు. లబ్ధిదారులకు మహిళా సంఘాల నుండి లక్ష రూపాయల వరకు రుణం ఇప్పిస్తామని ఆమె తెలిపారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్లను ఆమె పరిశీలించారు ఆమె వెంట తహసీల్దార్ దశరథ్ నా యొక్క తహసిల్దార్ రవికాంత్ ఆర్ఐ అంజయ్య ప్రవీణ సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుపతిలో పట్టుబడ్డ జీవితఖ్యైదీ


**-18 నెలలుగా బోధన్‌లో డ్యూటీ చేస్తూ పరారీలో..**

**సూర్య బోధన్**

నిజామాబాద్ సెంట్రల్ జైల్లో జీవిత ఖైదు అనుభవిస్తున్న వర్ని మండలం సైదూర్ గ్రామానికి చెందిన ఖైదీ కాట్రోత్ జీవన్ జూన్ 29వ తేదీ మధ్యాహ్నం 1:30 గంటల సమయంలో బోధన్ శివారులో ఉన్న మై నేషన్ ఫిల్లింగ్ స్టేషన్ (జైల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నడుపుతున్న భారత్ పెట్రోల్ పంపు) నుంచి పరారయ్యాడు. ఇప్పటికే 18 నెలలుగా సెమి ఓపెన్ ఖైదీగా పనిచేస్తున్న జీవన్ పరారైన నేపథ్యంలో జైలు అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు ఆధారాల సేకరణతో విచారణ చేపట్టారు. ఈ క్రమంలో ఖైదీ తిరుపతిలో ఉన్నట్టు సమాచారం అందడంతో, బోధన్ పోలీసులు ఏఎస్ఐ బాబురావు, పిసి-804 కె. రవి, పిసి-2914 డి. సాయికృష్ణ తిరుపతికి వెళ్లి, స్థానిక పోలీసుల సహకారంతో జూల్కై 4వ తేదీ తిరుపతి దేవస్థానం ఆవరణలో ఖైదీని పట్టుకున్నారు. ఆ తరువాత ఖైదీని బోధన్ తీసుకొచ్చి, జూల్కై 5న అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్టు పోలీసులు తెలిపారు.

## బాసర ట్రిపుల్ ఐటీ కి ఎంపికైన పిట్లం విద్యార్థులు !

**సూర్య పిట్లం**



పిట్లం మండలం నుండి మొత్తం ఏడుగురు విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ దేవి సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారంఆయన మాట్లాడుతూ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిట్లం నుండి నలుగురు టీ. మహేందర్, శ్రీకాంత్ రెడ్డి,సయ్యద్ యాసిన్, కే .నిహారికలు ఎంపిక అయ్యారని, చిన్న కొడపగల్ పాఠశాల నుండి ఇద్దరూ ఉపాసి కీర్తి పాటిల్ ,బోయిని సాయి లక్ష్మి, చిల్లర్గి పాఠశాల నుండి బోండ్ల సంతోష్ తండ్రి అంజయ్య అనే విద్యార్థిని విద్యార్థులు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో చదువుకొని ఉత్తమ ప్రతిభ కనబరిచి ట్రిపుల్ ఐఐటీ లో సీటు సాధించడం ఎంతో గర్వకరణమని అన్నారు. విద్యార్థులు సీటు సాధించడంతో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

### బాసర ట్రిబుల్ ఐటీలో సీటు సాధించిన ప్రజ్ఞ శ్రీ హై స్కూల్ ఆణిముత్యం

**సూర్య బోధన్ రూరల్**



ఆర్జీయూకేటీ ట్రిబుల్ ఐటీ బాసర ప్రవేశాల కొరకు వెలువడిన ఫలితాలలో సాలురా మండల కేంద్రంలోని ప్రజ్ఞ శ్రీ హై స్కూల్ విద్యార్థి డి.చరణ్ తేజ్ ఎంపికయ్యారు.10 వ తరగతి పరీక్ష ఫలితాలను 600 మార్కులకు గాను 582 మార్కులను సాధించాడు.అదేవిధంగా పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షలో 120 మార్కుల గాను 108 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 249 ర్యాంకును సాధించి ప్రతిభ చాటాడు.ట్రిబుల్ ఐటీ బాసరలో సీట్ సాధించిన డి.చరణ్ తేజ్ ను పాఠశాల కరస్పాండెంట్ లతారాజు అభినందించారు.

## ఎస్సైని సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**సూర్య నిజాంసాగర్**

జుక్కల్ పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చిన ఎస్ఐ నవీన్ చంద్ర ను పోలీస్ స్టేష న్లో జుక్కల్ మండల ఎమ్మార్పీ ఎస్ అధ్యక్షుడు ఆయిల్ వార్ మారుతి, బాలాజీ లు శనివారం శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఇబత్ వార్ సూర్యకాంత్, నాగనాథ్, దినేష్, ఫైలు నగేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## బాసర IIITకి తలమడ్ల విద్యార్థిని ఎంపిక

**సూర్య రాజంపేట**

రాజంపేట మండలంలోని తలమడ్ల జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన కుమోటాటి లిఖిత బాసర IIITకి ఎంపికైందని పాఠశాల ప్రధానోపధ్యాయుడు శనివా రం దొమ్మటి బిక్షపతి తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ పూర్ణచంద్రావు మాట్లాడుతూ.రాజంపేట మండలం నుండి ఎంపికైనందుకు ప్రధానోపాధ్యాయు లు, ఉపాధ్యాయుల.లిఖిత కు శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు. సిబ్బంది పాల్గొన్నారు.

## లింగంపేట్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన దీపక్ కుమార్

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ ఎస్సైగా దీపక్ కుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు.ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్సై వెంకట్రావు కామారెడ్డి జిల్లా హెడ్ క్వార్డుకు వెళ్లారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రొబిషనర్ ఎస్సైగా పూర్తి చేసుకున్న దీపక్ కుమార్ ను లింగంపేట్ ఎస్సైగా పోస్టింగ్ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు.మండలంలో శాంతి భద్రతలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు.